ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :118 శనివారం ఫిబ్రవరి 22 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# దాతృత్వంలో భారతీయులు ముందంజ...

+ ఏటా యాభై నాలుగు వేల కోట్ల విరాళాలు కీలక నివేదిక వెల్లడి
+ మతపరమైన సంస్థలకు సింహభాగం సాయం
+ గ్రామీణ భారతంలో దానగుణం అధికం









న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (మనప్రజాప్రతినిధి): దాతృత్వంలో భారతీయులు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తాజా అధ్యయనం వెల్లడించింది. దేశ ప్రజలు ప్రతి సంవత్సరం సుమారు యాభై నాలుగు వేల కోట్ల రూపాయలను విరాళాల రూపంలో అందిస్తున్నారని నివేదిక పేర్కొంది. ఈ మొత్తం కార్పొరేట్ సంస్థలు ఇచ్చే సామాజిక బాధ్యత నిధులతో సమానంగా ఉండటం విశేషం.అశోక విశ్వవిద్యాలయానికి చెందిన సామాజిక ప్రభావం మరియు దాతృత్వ పరిశోధనా కేంద్రం విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశంలోని దానశక్తి ప్రధానంగా సామాన్య కుటుంబాల్లోనే దాగి ఉంది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు అరవై ఎనిమిది శాతం మంది ఏదో ఒక రూపంలో విరాళాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆహారం, బట్టలు వంటి వస్తు రూపంలో సాయం చేసేవారు గణనీయ సంఖ్యలో ఉండగా, నగదు విరాళాలు, స్వచ్ఛంద సేవ కూడా ప్రాధాన్యం పొందుతున్నాయి. మొత్తం విరాళాల్లో దాదాపు సగానికి సమీపంగా దేవాలయాలు, మసీదులు, చర్చిల వంటి మతపరమైన సంస్థలకు వెళుతున్నట్లు అధ్యయనం స్పష్టం చేసింది. అలాగే వ్యక్తిగతంగా యాచకులకు నేరుగా అందే విరాళాలు కూడా పెద్ద శాతంలో ఉన్నాయి. మతంతో సంబంధం లేని స్వచ్ఛంద సంస్థలకు అందుతున్న విరాళాలు తక్కువగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది. తక్షణ సాయం లేదా ఆధ్యాత్మిక బాధ్యత భావనతోనే ఎక్కువ మంది దానం చేస్తున్నారని తెలిపింది.విరాళాలు ఇవ్వడంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ముందున్నారని అధ్యయనం గుర్తించింది. విరాళాలు ఇవ్వడానికి ప్రధాన కారణంగా మతపరమైన బాధ్యతనే ఎక్కువ మంది పేర్కొన్నారు. ఆదాయం తక్కువగా ఉన్న కుటుంబాల్లో కూడా సగం మంది దానం చేస్తున్నారని, ఆదాయం పెరుగుతున్న కొద్దీ ఈ శాతం మరింత పెరుగుతోందని నివేదిక వెల్లడించింది. విద్యావంతుల్లో దానగుణం అధికంగా ఉన్నట్లు కూడా అధ్యయనం తెలిపింది. భారతీయుల దాతృత్వ ధోరణిని అర్థం చేసుకోవడానికి ఈ నివేదిక ఉపయోగకరమని పరిశోధకులు పేర్కొన్నారు. వస్తు సాయం, నగదు విరాళాలు, స్వచ్ఛంద సేవల వంటి విభిన్న రూపాల్లో ప్రజలు దేశాభివృద్ధికి తోడ్పడుతున్నారని నివేదిక విశ్లేషించింది.

# హైదరాబాద్‌లో విషాద ఘటన

- గడువు ముగిసిన మందులివ్వడంతో ఆరు నెలల శిశువు మృతి
- సన్ సిటీ పరిధిలో ఆసుపత్రి నిర్లక్ష్యంపై ఆరోపణలు
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. గడువు ముగిసిన మందులు ఇవ్వడంతో ఆరు నెలల శిశువు మృతి చెందినట్లు కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ సంఘటన సన్ సిటీ పరిధిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జరిగినట్లు సమాచారం. తమ కుమారుడికి జ్వరం రావడంతో తల్లిదండ్రులు సమీపంలోని క్రియాన్స్ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ఇచ్చిన మందుల తర్వాత శిశువు ఆరోగ్యం మరింత విషమించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పరిస్థితి క్షీణించడంతో బాలుడు ప్రాణాలు కోల్పోయినట్లు వారు వాపోయారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మరణించాడని ఆరోపిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడువు ముగిసిన మందులు ఇచ్చినట్లుగా ఆరోపణలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, వైద్య రికార్డులు, మందుల నమూనాలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. నిజానిజాలు తేలిన అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.




# కామారెడ్డి ఘటన నేపథ్యంలో ఎమ్మెల్యేలు అరెస్టు

- పరామర్శకు వెళ్తుండగా మేడ్చల్ చౌరస్తాలో అడ్డగింత
- ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి అరెస్టు
- ప్రజాస్వామ్య హక్కులపై బీజేపీ ప్రశ్న







హైదరాబాద్, ఫిబ్రవరి 21 (మనప్రజాప్రతినిధి): కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిపై జరిగిన దాడి ఘటన నేపథ్యంలో ఆయనను పరామర్శించేందుకు బయలుదేరిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డిని పోలీసులు మేడ్చల్ చౌరస్తా వద్ద అడ్డుకుని అరెస్టు చేశారు.కామారెడ్డి లో జరిగిన ఘటనపై స్పందిస్తూ బాధిత ఎమ్మెల్యేను పరామర్శించేందుకు వెళ్తుండగా అక్రమంగా అడ్డుకున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. పెద్దఎత్తున పోలీసులు మోహరించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ప్రజాప్రతినిధులకే ప్రజాస్వామ్య హక్కులు లభించని పరిస్థితి నెలకొంటే సాధారణ ప్రజలకు ఏం న్యాయం దక్కుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కామారెడ్డి ఘటన నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు ఉద్రిక్తంగా మారాయి. ఈ వ్యవహారంపై మరిన్ని రాజకీయ ప్రతిస్పందనలు వెలువడే అవకాశముంది.

# వైసీపీ నాయకులకు హితబోధ

ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం ఫిబ్రవరి 21.:పవిత్రమైన సభ సాక్షిగా వైసీపీ నాయకులు తిరుమల శ్రీవారిని అవమానించే విధంగా వ్యవహరించిన తీరుకు నిరసనగా ఈ రోజు ర్యాలీ నిర్వహించి అనంతరం ఉరందూరు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పాత్రికేయ మిత్రులతో ప్రెస్ మీట్ నిర్వహించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మరియు కుటమి నాయకులు.



# శిక్షణా తరగతులకు హాజరైన కాంగ్రెస్ నేతలు

ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం :తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ నందు ప్రారంభమైనటువంటి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ శిక్షణా తరగతులకు హాజరైన కాంగ్రెస్ నేతలు. హాజరైన నేతలలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు దెయ్యాల రమేష్ బాబు, చిత్తూరు నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, నెల్లూరు జిల్లా డిసిసి అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, మరియు ఇతర జిల్లాల డిసిసి అధ్యక్షులు, నగర అధ్యక్షులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

మనప్రజాప్రతినిధి//దినపత్రిక,చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం మర్రి ముస్త్యాల గ్రామంలోని తెలంగాణ ఉద్యమకారులు పిన్నింటి రవీందర్ రెడ్డి అమ్మ,పిన్నింటి ఎల్లవ్వ, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,వారి నివాసానికి వెళ్లి,వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనో ధైర్యం నింపారు.అలాగే చిలుక బాలయ్య,అమ్మ,కూడా ఇటీవలే మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే,పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రజలపై ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలి

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ: జనగామ నియోజక వర్గం ,మద్దూరు మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శంభు రామ దేవాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న దేవతామూర్తుల ప్రతిష్టాపనోత్సవానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యేకు గ్రామస్తులు,స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఎమ్మెల్యేకు అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదమును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.పంటలు సమృద్ధిగా పండి భోగభాగ్యాలతో ప్రజలు ఉండాలని ఆకాంక్షిం చారు.భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.శంభు రామ దేవాలయం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రెండు లక్షల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్,ఉప సర్పంచ్ శెట్టి ఐలయ్య,మాజీ సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సుర్ణ ఐలయ్య,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం

నేరేడుచర్ల( మన ప్రజాప్రతినిధి దినపత్రిక )అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలనందు ఘనంగా వేడుకలు నిర్వహించారు తెలుగు భాష సాహిత్యాలపై చర్చాగోష్టి నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ కలిగి ఉండాలని మాతృభాషాపరిజ్ఞానమే విద్యార్థుల విజ్ఞాన సముపార్జనకు మూలం అని విద్యార్థులు మాతృభాష పరిజ్ఞానం సాధించాలని అన్నారు కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు టి రామ్మూర్తి బి బికోజి, ఎం బాలు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు




# తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం

మనప్రజాప్రతినిధి//కంగ్టి: ఈ రోజు ప్రాథమిక పాఠశాల నాగూర్ -కె లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ మహానంధ పాల్గొని , విద్యార్థులకు పరీక్షలు సమయం సద్వినియోగం చేసుకొని పరీక్షలు బాగా రాయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, ప్రశాంత్, విజయ్ పాల్గొన్నారు.




# శ్రీకాళహస్తి దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రి

ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం ఫిబ్రవరి 20:కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి "శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు" , మాజీ పార్లమెంట్ సభ్యుడు "శ్రీ గల్లా జయదేవ్" ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ "శ్రీ విపిన్ కుమార్" శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి . నివాసానికి విచ్చేసి విందులో పాల్గొన్నారు.రామ్మోహన్ నాయుడు . మాట్లాడుతూ శ్రీకాళహస్తికి ఎప్పుడు వచ్చిన దర్శనార్థం వచ్చినా మా అన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి .గృహంలో విందు స్వీకరించడం తనకు సాంప్రదాయంగా మారిందని, "మా అన్న ఇంటికి వచ్చినట్టే అనిపిస్తుంది" అని కేంద్ర మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి . కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రిని ఆప్యాయంగా పలకరించి, సాదరంగా విందు ఏర్పాటు చేశారు.అన్నదమ్ముల వలే పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకుంటూ, కలిసిమెలిసి గడిపిన ఈ భేటీ స్నేహభావాన్ని ప్రతిబింబించింది.శ్రీకాళహస్తి ఆతిథ్య సంప్రదాయాన్ని ప్రతిబింబించిన ఈ విందు కార్యక్రమం ఆప్యాయత, అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.




# శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు...

ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం ఫిబ్రవరి.20: ఈరోజు శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవస్థానం నందు హుండీల లెక్కింపు జరిగినది విషయమును తెలియజేయడ మేమనగా, మహాశివరాత్రికి శ్రీ పరుశురామేశ్వర స్వామి వారి యొక్క టికెట్ల ద్వారా 521200 రూపాయలు వచ్చినది చందాల ద్వారా 207928 రూపాయలు వచ్చినది ఆన్లైన్ ద్వారా 2599922 రూపాయలు వచ్చినది స్వామివారికి పుష్పాలంకరణ కోసం వచ్చిన చందా 161116 రూపాయలు వచ్చినది మరియు హుండీల ద్వారా రూపాయిలు 631149/రూపాయలు, మరియు అన్నదానం ఉండి ద్వారా 11254/రూపాయలు మొత్తము శివరాత్రి సందర్భంగా శ్రీ పరశురామేశ్వర స్వామి వారికి వచ్చినటువంటి మొత్తము శివరాత్రికి ఆదాయము 2162569 రూపాయలుగా వచ్చినది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే రామచంద్రారెడ్డి మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ తిరుపతి డివిజన్ ఇన్స్పెక్టర్ పనిరాజ సేన, పాలకమండ సభ్యులు పాల్గొన్నారు



# మండిపడ్డ రెడ్డి వారి గురవారెడ్డి

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా ఫిబ్రవరి 21:టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ప్రెస్ మీట్ . నిన్న వైకాపా ఎమ్మెల్సీలు శాసనమండలి శాసనసభ ఆవరణంలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలతోను ప్లే కార్డులతోను చెప్పులు షూలు ధరించి ప్రదర్శన చేసి స్వామివారికి అపవిత్రము చేసినటువంటి దానిపై ఖండన జగన్మోహన్ రెడ్డి, వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారు వారియమ్మెల్సీ లు శ్రీ వెంకటేశ్వర స్వామి ముందు మోకరిల్లి క్షమించమని వేడుకోవాలి :హిందువులకు స్వామి వారి భక్తులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి .......వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి హిందువులు మనోభావాలు దెబ్బ తీస్తూనే యున్నారు తిరుమల తిరుపతి దేవస్థానంలో దేవుని సన్నిధిలో అపచారం మీద అపచారం , పాపం మీద పాపం చేస్తూనే యున్నారు -టిటిడి , శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రత , ప్రతిష్ట ను దెబ్బతీసే పనులు కొనసాగిస్తూనే యున్నారు-హిందువులు , శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీ వారి లడ్డు తయారీ కి వాడే ఆవు పాలతో తయారీ చేసిన నెయ్యికి బదులు వెజిటబుల్ ఆయిల్స్ లో కొన్ని రసాయన పదార్థాలు కలిపి తయారీ చేసిన కల్తీ నెయ్యి ని వాడి లడ్డులు తయారీ చేయించి భక్తులకు సరఫరా చేసి మహా పాపానికి వడిగట్టారు -నాలుగు ల్యాబ్ రిపోర్ట్ లు కల్తీ నెయ్యిని వాడారు అని స్పష్టం చేసాయి -గౌరవ సుప్రీమ్ కోర్టు చే నియమింపబడిన సిట్ తన ఛార్జ్ షీట్ లో కల్తీ నెయ్యిని వాడారు అని నిర్ధారించింది -శ్రీ జగన్మోహన్ రెడ్డి బాబాయ్ , టిటిడి పాలక మండలి అధ్యక్షులు గా పనిచేసిన శ్రీ వైవి సుబ్బారెడ్డి కల్తీ నెయ్యి వాడారు అని సిట్ నిర్ధారించింది అని అంగీకరించారు -చేసిన మహాపాపం ను వొప్పుకొని క్షమాపణలు చెప్పకుండా శ్రీ జగన్మోహన్ రెడ్డి , వైకాపా నాయకులు దేవుడుతో రాజకీయాలు చేస్తూ బుకాయిస్తూ హిందువులు మనోభావాలు దెబ్బతీస్తునే యున్నారు -నిన్న వైకాపా శాసన మండలి సభ్యులు ప్లే కార్డులు ప్రదర్శించడం అత్యంత దుర్మార్గం , దారుణం స్వామి వారి చిత్రపటాలు తో కూడిన ప్లే కార్డులను సభలోకి తీసుకు వచ్చి రాజకీయాలకు వినియోగించడమే తప్పు . అని తీవ్రంగా ఖండిస్తున్నాం -అది చాలదన్నట్లు కొందరు వైకాపా సభ్యులు చెప్పులు , బూట్లు వేసుకొని శ్రీవారి చిత్రపటాలతో యున్న ప్లే కార్డులు ప్రదర్శించడం ఘోరమైన మహా అపచారం . గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి షూ వేసుకొని వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్లడం మనం గతంలో చూసాం -సభ వాయిదా పడ్డాక శ్రీ వారి చిత్ర పాటలతో కూడిన ఆ ప్లే కార్డులను టేబుల్ పై పడేసి వెళ్లి పోవడం మరీ దారుణం -ఆతర్వాత మేము చెప్పులు , బూట్లు వేసుకొని వెంకటేశ్వర స్వామి ఫోటోలు పట్టుకోలేదు అని వాదించడం దారుణం -ఇటువంటి దారుణ సంఘటనలు ఇప్పటివరకు చట్ట సభలలో జరిగి యుండలేదు -శ్రీ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారమే వైకాపా యమ్మెల్సీ లు ఈ మహా అపచారం కు పాల్పడ్డారు అని ప్రజలు భావిస్తున్నారు -శ్రీ వెంకటేశ్వర స్వామి పైన శ్రీ జగన్మోహన్ రెడ్డి కి , వైకాపా ప్రజాప్రతినిధులు ,నాయకులు లో కొంతమంది కి గౌరవం , భక్తి , భయం , విశ్వాసం లేవు . అందుకే ఆ స్వామి పట్ల పాపం మీద పాపం , అపచారం మీద అపచారం చేస్తూనే యున్నారు శ్రీ వారి చిత్రపటాలతో కూడిన ప్లే కార్డులను సభలోకి తీసుకు రావడం , శ్రీ వారిని రాజకీయాలకు లాగడం , కొందరు సభ్యులు చెప్పులు , బూట్లు వేసుకొని శ్రీవారి చిత్రపటాలతో కూడిన ప్లే కార్డులను ప్రదర్శించి మహా అపచారం చేసినందులకు శ్రీ జగన్మోహన్ రెడ్డి , వైకాపా ఎమ్మెల్సీ లు శ్రీవారి ముందు మోకరిల్లి క్షమించమని వేడుకోవాలి .హిందువులు మనోభావాలను దెబ్బ తీసినందులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి




# పేదల కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, జనగామ మండలం వెంకిర్యాల గ్రామ గౌడ సామాజిక వర్గ కుటుంబానికి చెందిన తాళ్లపల్లి నర్సింహులు గౌడ్ వేరికోసిల్ (కాళ్ళ నరాల) సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురాగా (2,00,000) రెండు లక్షల రూపాయల ఎల్ ఓ సి ని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సహకారము తో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ఆసుపత్రిలో బాధితున్ని పరామర్శించి అందజేశారు.ఈ కార్యక్రమంలో బాధితుని కుటుంబ సభ్యులు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు



## నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లను సన్మానించిన ధాన్యం వ్యాపారులు....



నేరేడుచర్ల( మన ప్రజాప్రతిని దినపత్రిక) నేరేడుచర్ల ధాన్యం కమిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగ ఎన్నికైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ గా నూకల సందీప్ రెడ్డి గా ఎన్నికైన వారిని మరియు వార్డ్ కౌన్సిలర్లు అయినా తొమ్మిదవ వార్డు కౌన్సిలరు శ్రీకాంత్ 12వ వార్డు కౌన్సిలరు అబ్దుల్ కలీం లను ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ప్రెసిడెంట్ బూసిపల్లి వెంకటరెడ్డి. ట్రెజరర్ పోతుగంటి సత్యనారాయణ. రాచకొండ శ్రీనివాసరావు .భువనగిరి అంజయ్య .గుండా సత్యనారాయణ మాశె ట్టి సైదయ్య వెంపటి వెంకన్న. యాద అనిల్. యాదవ్ శేఖర్. సోమాచారి. మాశెట్టి మోహన్. గరిణె వేణుగోపాల్ .తోగరు వెంకటేశ్వర్లు. గరిణె ప్రసాదు .గరిణే కామేశ్వరావు .మాజి కౌన్సిలరు నాగయ్య. గంట సైదులు పాల్గొన్నారు

## సి డి ఎ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ




-పేదమధ్యతరగతి మహిళలకు ఆర్థిక చేయూత లక్ష్యంగా సేవా కార్యక్రమం

కల్లూరు, ఫిబ్రవరి 21 (మన ప్రజా ప్రతినిధి న్యూస్) :సమాజ సేవా దృక్పథంతో పనిచేస్తున్న జణూ ఆధ్వర్యంలో పేద మరియు మధ్యతరగతి మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సిడిఎ కార్యదర్శి ఎనోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మాధవి చేతుల మీదుగా కుట్టుమిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. ఒక మహిళ ఆర్థికంగా బలపడితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. సి డి ఎ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఆమె అభినందించారు.సి డి ఎ సంస్థ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను కూడా నిర్వహిస్తోంది. 2023 నుండి ప్రతి సంవత్సరం 100 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని ఆదాయం సంపాదిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని వివరిం చారు.అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని సి డి ఎ ఆధ్వర్యంలో మంచినీటి బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు 350 ఉచిత నీటి బోర్లు ఏర్పాటు చేసి అనేక గ్రామాల్లో ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎడ్యుకేషన్ ఫీడింగ్ సెంటర్ ద్వారా 120 మంది పేద విద్యార్థులకు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమవుతున్న పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాలు దాతలు, స్నేహితుల సహకారంతో కొనసాగుతున్నాయని సి డి ఎ కార్యదర్శి పి. ఏనోష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది మహిళలు, విద్యార్థులకు సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవిని శాలువల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నా బాలరాజు, మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, సిస్టర్ చంద్రలీల, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లు పాల్గొన్నారు. లబ్ధిదారులు సి డి ఎ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్జున్ పట్ల జెడ్పిహెచ్ హైస్కూల్లో ఘనంగా మాతృభాష దినోత్సవం





మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం అర్జున పట్ల గ్రామంలోని జడ్పీహెచ్ హైస్కూల్లో మాతృభాష దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.స్కూలు ఉపాధ్యాయులు మంగళగిరి రామచంద్రమూర్తి,శిక్షణ మరియు పర్యవేక్షణలో స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు రచించిన,శ్రీకారం.ఓంకారం, సంకలనాలు.ఆవిష్కరించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవధాని.మాతృభాషా దినోత్సవం సం దర్భంగా ఆర్జునపట్ల పాఠశాలలో అలరించిన అర్ధ భాశేశ్వరుడు,అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవం సందర్భంగా,అర్జునపట్ల ఉన్నత పాఠ శాలలో ఇన్చార్జి హెచ్ఎం సరీన్ చంద్ర కులకర్ణి,అధ్యక్షతన సుమారు మూడు గంటలపాటు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథుల గా ఎలికట్టే ఐలయ్య,రాష్ట్ర తెలుగు పాఠ్య పుస్తకాల రచయిత పద్య సారస్వత అధ్యక్షులు అవుసల భాను ప్రకాశ్ ఆచార్య,పాల్గొని ఉత్తేజ పూరితమైన భాషోపాన్యాసం ఇచ్చారు...గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్. ఉపసర్పంచ్ భూమయ్య గౌడ్,శ్రీశైలం, ఉపాధ్యాయులు సరిత,రజిత,షాదుల్ల,తల్లిదండ్రులు సుమారు అరవై మంది పాల్గొని విద్యార్థులు రాసిన ..శ్రీకారం... ఓంకారం అనే రెండు పుస్తకాలను ఆవిష్కరించారు.తెలుగు భాష లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి అందచేసారు.సుమారుఅరవై పద్యాలు,అలవోకగా చదివిన విష్ణు కు నగదు అందించారు.ముఖ్య అతిథి.భానుప్రకాష్ కు ఘన సన్మానం చేశారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత



(మనప్రజాప్రతినిధి ) //సూర్యాపేట ఫిబ్రవరి 21:యువత ఏ ఒక్కరిపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మురిసెట్టి నివేదిత అన్నారు శనివారం ఆమె పట్టణంలోని ఐక్యూ ఆప్టికల్ షాపును ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో యువత అంతా వారికి నచ్చిన రంగంలో రాణిస్తూ సమాజ సేవకు కృషి చేస్తూ స్వయంగా ఎదగాలని సూచించారు. ఐ క్యు ఆప్టికల్లో ఉచితంగా కండ్లు చెక్ చేయడం అభినందనీయమని తెలియజేశారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐక్యూ ఆప్టికల్ ప్రోపరేటర్ శ్రీనివాస్ ఆప్తోమెట్రిస్ట్ రేణుక కౌన్సిలర్ జాంగిర్ మాజీ కౌన్సిలర్ గురుగంటి రాములు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిర్మూలనపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపు



పోలాకి//(మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక):స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గొల్లలవలస గ్రామంలో నిర్వహించిన విస్తృత శుభ్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మరియు నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. స్వర్ణాంధ్ర సాధనలో స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని, పర్యావరణ సమతుల్యత నిలుపుదల అవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల భూమి, నీరు, గాలి కాలుష్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి వద్ద ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణహిత సంచులు, వస్తువులు వినియోగించాలని గ్రామస్తులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టుకుని గ్రామంలోని రహదారులు, ప్రజా ప్రదేశాల్లో చెత్తను తొలగించారు. ప్రజలతో కలిసి శుభ్రతా కార్యక్రమంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. నాయకులు, అధికారులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.గ్రామంలో చెత్త వేరు చేసే విధానం, తడి-పొడి చెత్త వర్గీకరణ, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. స్వచ్ఛత ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిత్యచర్యగా మారాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా స్వచ్ఛాంధ్ర లక్ష్యం సాధ్యం కాదని అన్నారు.అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలుడిపై వీధికుక్కలు దాడి



మనప్రజామేడ్చల్ జిల్లా : ఘట్కేసర్:పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధి.ప్రజా సమస్యల పట్ల మాట్లాడిన జర్నలిస్ట్ ప్రవీణ్ పై కేసులు స్వర్ణగిరి కాలనీ లో ఇటీవల 3 సంవత్సరాల బాలుడిపై వీధికుక్కలు దాడి చేసిన ఘటనలో కాలనీ వాసులు అంతా ఒక్కటై వీధి కుక్కల్ని కాలనీ నుండి తరలించాలి ఇటీవల సుప్రింకోర్టు ఆర్డర్ ప్రకారం స్కూల్స్ కాలేజీలు బస్టాండ్ తదితర ప్లేసులలలో వీధి కుక్కల్ని తరలిచాలంటూ ఇచ్చిన అదేశాలమేరకు పోచారం మున్సిపల్ పూర్వ కమిషనర్ నిత్యానంద గారికి ఫిర్యాదు చేయగా వారు ఈ ఘటన పై చలించిపోయి వెంటనే స్త్రష్ట్రఎఫె సిబ్బందికి అదేశాలిచ్చారు ఆఫీసర్ ఆదేశం ప్రకారం వచ్చిన మున్సిపల్ సిబ్బంది పనులకు అడ్డు తగిలి జంతు ప్రేమికులం అంటూ అడ్డు తగిలి గొడవ చేసి వారు విధులను నిలువరించారు.ఈవిషయం పై కాలనీ మహిళలు కాలనీ వాసులు అంత కలిసి సిబ్బంది పనులకు అడ్డు పడటం ఏమిటి అని కుక్కల్ని పట్టుకపోవాలంటూ నిరసన చేయగా అక్కడున్న జర్నలిస్టు ప్రవీణ్ మన ప్రజాప్రతినిధి రిపోర్టర్ వీడియో తీస్తుండగా స్వప్న త్రివేణి ఇద్దరు మహిళలు బాలజీనగర్ నుండి వచ్చిన ఒక యువకుడు కలిసి పత్రికా స్వేచ్ఛకు విరుద్ధంగా విలేకరుపై ధూషించి ఎలా విడియో తీస్తావ్ అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు.పైగా పత్రిక విలేకరి ప్రవీణ్ , స్వర్ణగిరి కాలనీ మాజీ వార్డ్ మెంబర్ స్వామిదాస్, నవీన్ రెడ్డి పై కేసు నమోదు చేశారు.ఈ విషయం పై పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు పత్రిక స్వేచ్ఛ కు విఘాతం కలిగించే విదంగా వ్యవహరించిన విషయం పట్ల రేపు స్వప్న త్రివేణి బాలాజీ నగర్ కు చెందిన యూవకుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది.జంతు ప్రేమికుల ముసుకులో మాకు అడ్డు చెబితే కాలనీ వాసుల్ని కేసులు పెడతాం అంటూ బెదిరిస్తున్న వారి విషయం పట్ల పోచారం పోలీసువారు విచారణ జరపగలరని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్





(మనప్రజాప్రతినిధి)//సూర్యాపేట ఫిబ్రవరి 21 : 10వ తరగతి వార్షిక పరీక్షలను సక్రమంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు సమగ్ర అవగాహన ఒరియంటేషన్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొనిన అధికారులకు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, రవాణా, సీలింగ్ అన్‌సీలింగ్ విధానం, పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ల సమన్వయం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.జిల్లాలో మొత్తం 12403 మంది విద్యార్థులు, 69 పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, శుచిమందిరాలు, ఫర్నిచర్, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం స్క్రైబ్ సౌకర్యం, అవసరమైన చోట వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.పరీక్షలను నిబంధనల ప్రకారం, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందు కు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్ష విభాగం సీనయ్య,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి కలెక్టర్



(మనప్రజాప్రతినిధి) //సూర్యాపేట ఫిబ్రవరి 21: సూర్యాపేట జిల్లాలో నిర్మించతలపెట్టిన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, టీజీ ఐఐసి, రైల్వే శాఖ, పంచాయతీరాజ్ అధికారులతో భూ సేకరణ పనుల పై వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులు మరియు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ మరియు పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు త్వరితగతిన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, సూపర్డెంట్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఉగ్ర హెచ్చరికలు...

**- దేవాలయాలే లక్ష్యమని నిఘా సమాచారం**

**- ఎర్రకోట, చాందీనీ చౌక్ పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రత**

**- దేశవ్యాప్తంగా అప్రమత్తం చేసిన అధికారులు**









ఢిల్లీ, ఫిబ్రవరి 21 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి ఉగ్ర ముప్పు పొంచి ఉందన్న నిఘా హెచ్చరికలతో భద్రతా వ్యవస్థ అప్రమత్తమైంది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయ్యిబా దేశంలోని ప్రముఖ ధార్మిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా ఎర్రకోట, చాందీనీ చౌక్ ప్రాంతాల్లోని దేవాలయాలపై దాడుల యత్నం ఉండొచ్చని హెచ్చరించడంతో హై అలర్ట్ ప్రకటించారు.చాందీనీ చౌక్ ప్రాంతంలోని ఓ దేవాలయంపై పేలుడు పదార్థాలతో దాడి చేయాలని వ్యూహం రచించినట్లు సమాచారం అందింది. ఇటీవల పాకిస్థాన్‌లో జరిగిన పేలుడు ఘటనకు ప్రతీకారంగా భారత్‌లోని ధార్మిక స్థలాలను లక్ష్యంగా చేసుకోవాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. కేవలం ఢిల్లీ మాత్రమే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా హిట్ జాబితాలో ఉన్నాయనే సమాచారం భద్రతా వ్యవస్థను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కీలక ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఎర్రకోట పరిసరాలు, చాందీనీ చౌక్, వారసత్వ ప్రదేశాలు, రద్దీ మార్కెట్ల వద్ద భారీగా బలగాలను మోహరించారు. సీసీటీవీ పర్యవేక్షణను పెంచడంతో పాటు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. బాంబు నిర్వీర్య దళాలు, కుక్కల బృందాలను వ్యూహాత్మక ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు సమన్వయంతో గస్తీ కొనసాగిస్తున్నారు. గతంలో కూడా ఢిల్లీలో జరిగిన పేలుళ్లు దేశాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. హైకోర్టు ప్రాంగణం, మార్కెట్ ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో జరిగిన దాడులు ప్రాణనష్టం కలిగించాయి. ఆ సంఘటనలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే ప్రతి యత్నాన్ని కట్టడి చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు

## జోగిపేటలో కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యూసుఫ్‌కు నివాళి**


**- కుటుంబ సభ్యులతో మాట్లాడిన దామోదర్ రాజనర్సింహ**

**- అండగా ఉంటామని భరోసా**



జోగిపేట, ఫిబ్రవరి 21 (మన ప్రజాప్రతినిధి): ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త యూసుఫ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంతాపం వ్యక్తం చేశారు. యూసుఫ్ మృతి వార్త తెలుసుకున్న మంత్రి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యుల దుఃఖాన్ని పంచుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యంగా ఆయన సోదరుడు జీషాన్‌తో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. యూసుఫ్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్త అని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## నాగోల్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు




హైదరాబాద్, ఫిబ్రవరి 21 (మన ప్రజాప్రతినిధి): ఎల్.బి నగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ డివిజన్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలకు రాజీనామా చేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్తగా చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధన, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దశాబ్దాలుగా రాజ్యాధికారాన్ని చూడని వర్గాలను అధికార స్థానాల్లో నిలబెట్టడమే తమ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు తమను ఆకర్షించాయని తెలిపారు. నాగోల్ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నరసయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో ఏడు ఎకరాల భూమి రక్షించిన హైడ్రా

**- రూ. వెయ్యి నాలుగు వందల కోట్ల విలువైన స్థలాలకు ఫెన్సింగ్**

**- పార్కులు, ప్రజావసరాల స్థలాలపై ఆక్రమణల తొలగింపు**

**- రాజరాజేశ్వరి నగర్ నివాసితుల్లో హర్షం**



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (మనప్రజాప్రతినిధి): కొండాపూర్‌లో పార్కులు మరియు ప్రజావసరాల కోసం కేటాయించిన సుమారు ఏడు ఎకరాల భూమిని హైడ్రా రక్షించింది. ఈ భూముల విలువ సుమారు వెయ్యి నాలుగు వందల కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 78 నుంచి 93 వరకు ఉన్న రాజరాజేశ్వరి నగర్ కాలనీలో ఈ భూములు ఉన్నాయి. 1993లో గ్రామపంచాయతీ లే అవుట్‌లో భాగంగా రెండు వేల యాభై తొమ్మిది ప్లాట్లతో కాలనీ రూపొందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఐదు ఎకరాలు, పాఠశాలకు దాదాపు ఒక ఎకరం, పార్కులకు మరో ఎకరాకు పైగా, కమ్యూనిటీ హాల్ కోసం రెండు వేల ఒక వంద ఎనభై ఒక గజాలు కేటాయించారు. అయితే పాఠశాలకు కేటాయించిన భూమిలో వెయ్యి గజాల మేర అపార్టుమెంట్ నిర్మాణం జరిగిందని, కమ్యూనిటీ స్థలంలో ప్రైవేటు షాపులు, షెడ్డులు ఏర్పాటయ్యాయని గుర్తించారు.కాలనీ సంక్షేమ సంఘం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లే అవుట్ ప్రకారం పార్కులు మరియు ప్రజావసరాల స్థలాలు ఆక్రమణలకు గురైనట్లు నిర్ధారించారు. వెంటనే ఆక్రమణలను తొలగించి భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ప్రజావసరాల స్థలాలుగా గుర్తిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో రాజరాజేశ్వరి నగర్‌లో నివసిస్తున్న ఐదు వేల కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యను హైడ్రా పరిష్కరించిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజావసరాల కోసం కేటాయించిన భూములు ప్రజలకే అందుబాటులో ఉండేలా కాపాడతామని అధికారులు తెలిపారు.

